మరింత చేరువలో విద్యుత్ సేవలు

పెద్దపల్లి, సెప్టెంబర్18: విద్యుత్ విని యోగదారులకు మెరుగైన సేవలందించేందు కు సాంకేతికంగా మరిన్ని అంశాలు జోడించి టీజీఎన్పీడీసీఎల్ 19 ఫీచర్లతో యాప్ ను రూపొందించినట్లు పెద్దపల్లి ఎస్ఈ బొంకూరి సుదర్శన్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. రిపోర్ట్ ఆన్ ఇన్సిడెంట్, కన్స్యూమర్ గ్రీవెన్సెస్, సెల్ఫ్ రీడింగ్, పే బిల్స్, బిల్ హిస్టరీ, ఆన్‌లైన్ పేమెంట్ హిస్టరీ, లింక్ ఆధార్, మొబైల్ నంబర్, డొమెస్టిక్ బిల్ క్యాలిక్యులేటర్, కొత్త కనెక్షన్ ఎలా తీసుకోవాలి, పేరు, లోడ్ మార్పు, పవర్ కంజంప్షన్ గైడ్ లైన్స్, టారిఫ్ డీటెయిల్స్, ఎనర్జీ సేవింగ్ టిప్స్, సేఫ్టీ టిప్స్, ఫీడ్ బ్యాక్, మై అకౌంట్, వినియోగదారుల బిల్లు సమాచారం, వినియోగదారుల పరిధిలోని అధికారి వివరాలు, కాంటాక్ట్ అజ్ యాప్‌లో ఉంటాయని వివరించారు. వినియోగదారులకు ఎటువంటి సందేహాలు ఉన్న పరిధిలోని అధికారిని ఫోన్ ద్వారా సంప్రదించి నివృత్తి చేసుకోవచ్చని సూచించారు. వినియోగదారులు తమ మొబైల్ ఫోన్‌లో tgnpdcl యాప్‌ను డౌన్ లోడ్ చేసుకొని పై సేవలు పొందాలని కోరారు.

పరామర్శ

ధర్మారం,సెప్టెంబర్18: మండలంలోని పలు బాధిత కుటుంబాలను ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ బుధవారం పరామర్శించారు. దొంగతుర్తికి చెందిన అంగన్‌వాడీ టీచర్ పెర్క తిరుమల, రామయ్యపల్లె కు చెందిన మార్క కిష్టయ్య అనారోగ్యంతో ఇటీవల మృతి చెందారు. ఆగ్రామాలకు వెళ్లి బాధిత కుటుంబాలను ఆయన పరామర్శించారు. ఆయన వెంట మాజీ ఎంపీపీ కొడారి హన్మయ్య, మాజీ ఏఎంసీ చైర్మన్ కొత్త నర్సింహం,కాంగ్రెస్ నాయకుడు జక్కుల దామోదర్‌రావు తదితరులు ఉన్నారు.

పత్రికా ప్రకటన

ఇందు మూలముగా సమస్త ప్రజలకు తెలియచేయునది ఏమనగా నా క్లయింట్ అయిన శ్రీ నాగిరెడ్డి మల్లెల తండ్రి: కొండారెడ్డి మల్లెల, వయస్సు: 44 సం||రాలు, వృత్తి: డాక్టర్, నివాసం: ఇంటి నెం. 19-8-109, స్వతంత్రచౌక్, గోదావరిఖని, రామగుండం మం||, పెద్దపల్లి జిల్లా గారు శ్రీమతి సయ్యదా సర్వరీ బేగం, భర్త: కీ.శే. సయ్యద్ గౌస్ పాష, వయస్సు: 52 సం||రాలు, వృత్తి: గృహిణి, నివాసం: ఇంటి నెం. 19-7-118, లక్ష్మీనగర్, గోదావరిఖని, రామగుండం మండలం, పెద్దపల్లి జిల్లా గారి వద్ద నుండి వారికి హక్కు గల పెద్దపల్లి జిల్లా, రామగుండం మండలం, గోదావరిఖని, లక్ష్మీనగర్ లొకాలిటీలోని ఇంటి నెం. 19-8-111 నెంబరు కలిగిన 3 రూములు, 3 షటర్లు తో గల ఆస్తిని తేది: 20-08-2024 తేదీన కొనుగోలు చేయడమైనది. ఇట్టి ఆస్తికి హద్దులు: ఉత్తరం: 6 ఫీట్ల వెడల్పు గల దారి దక్షిణం: నాగిరెడ్డి మల్లెల గారి పార్కింగ్ స్థలం తూర్పు: ఆడెపు మల్లేశం, పడమర: 30 ఫీట్ల రోడ్డు కలవు. కావున సదరు ఇంటిని నా యొక్క క్లైంట్ కొనుగోలుకు ఒప్పందం కుదిరివున్నది. ఏమైనా అభ్యంతరాలు వున్నచో ఆధారాలతో సహా వారం రోజుల లోపు మా ఆఫీసులో సంప్రదించగలరని మనవి, తరువాత వచ్చిన అభ్యంతరాలు చెల్లనేరవు.

ఇట్లు: సం/- **ఎమ్.డి. సలీమ్ బేగ్,** న్యాయవాది & నోటరి మార్కండేయకాలనీ, గోదావరిఖని. **సెల్: 97015 83350.**

నమస్తే తెలంగాణ CLASSIFIED

WANTED

jobs Apply Now!

★ త్రివేణి హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 18K. 9160900024 / 9640400073.
NT-331771-All

LOST

★ HUGO LYNCH, S/o. Harold Lynch, R/o. Hyderabad. Lost Original Regd Sale Deed No. 1644 of 2002. FIR Lost Certificate obtained from Police. If anyone finds, Call: 9849300201.
NT-333062

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన
నమస్తే తెలంగాణ
క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం
200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి
50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
Cell: 9182 777 571
9182 777 189

ఓటరు జాబితా రూపకల్పనలో సహకరించాలి

పెద్దపల్లి : పతకాలు సాధించిన క్రీడాకారులతో కలెక్టర్ కోయ శ్రీహర్ష

పెద్దపల్లి, సెప్టెంబర్18: గ్రామీణ ఓటరు జాబితాను పకడ్బందీగా రూపొందించేందుకు రాజకీయ పార్టీల ప్రతినిధులు సంపూర్ణ సహకారం అందించాలని కలెక్టర్ కోయ శ్రీ హర్ష కోరారు. గ్రామీణ ఓటరు జాబితా రూపకల్పనపై బుధవారం కలెక్టరేట్‌లో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలెక్టర్ సమావేశమై మాట్లాడారు. పంచాయతీ ఓటరు జాబితా రూపకల్పనకు రాష్ట్ర ఎన్నికల సంఘం షెడ్యూల్ విడుదల చేసిందన్నారు. షెడ్యూల్ ప్రకారం ఈనెల 13న పంచాయతీల్లో వార్డుల వారీగా ఓటరు జాబితా సిద్ధం చేసి ఆయా కార్యాలయాలోల ప్రదర్శించినట్లు తెలిపారు. డ్రాఫ్ట్ ఓటరు జాబితాలో గల అభ్యంతరాలు, నూతన ఓటరు నమోదు దరఖాస్తులను ఈనెల 21 లోగా సంబంధిత మండలాల ఎంపీడీవోలకు లిఖిత పూర్వకంగా అందజేయాలని, 26 లోగా అభ్యంతరాలను పరిష్కరించి, ఈనెల 28న తుది ఓటరు జాబితా విడుదల చేయనున్నట్లు వెల్లడించారు. గురువారం మండల స్థాయిలో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించనున్నట్లు తెలిపారు. కుటుంబంలోని సభ్యులందరికీ ఒకే వార్డులో ఓట్లు ఉండేలా కార్యాచరణ రూపొందించామని తెలిపారు. సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ అరుణశ్రీ, డీపీవో వీర బుచ్చయ్య, వివిధ పార్టీల ప్రతినిధులు శశి భూషణ్, పాషా, ఉప్పు రాజ్ కుమార్, పీ సంపత్ రావు, ఎరవెల్లి ముత్యం రావు, సదానందం, తిరుపతి, శారదారాజ నర్సింగ్ పాల్గొన్నారు.

గడువులోగా రైస్ డెలివరీ పూర్తి చేయాలి

గడువులోగా వానకాలం 2023-24, యాసంగి సీజన్లకు సంబంధించి పెండింగ్ రైస్ డెలివరీని తప్పని సరిగా పూర్తి చేయాలని కలెక్టర్ కోయ శ్రీ హర్ష మిల్లర్లను ఆదేశించారు. జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్‌లో అదనపు కలెక్టర్ జీవీ శ్యామ్ ప్రసాద్ లాల్‌తో కలిసి జిల్లాలోని రైస్ మిల్లర్లు, సంబంధిత అధికారులతో సమావేశమయ్యారు. పెండింగ్‌లో ఉన్న రైస్ డెలివరీపై సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడారు. పెండింగ్ బాయిల్డ్ రైస్ డెలివరీ ప్రక్రియ ఈనెలాఖరు వరకు పూర్తి చేయాలన్నారు. మిల్లింగ్ చేసి రైస్ అప్పగించకపోతే మిల్లర్లపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సమావేశంలో జిల్లా పౌరసరఫరాల సంస్థ మేనేజర్ శ్రీకాంత్, జిల్లా పౌర సరఫరాల అధికారి రాజేందర్, రైస్ మిల్లర్లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

విద్యా ప్రమాణాలు పెంపొందించాలి

ప్రతి విద్యార్థి విద్యా ప్రమాణాలు మెరుగుపరిచేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ కోయ శ్రీ హర్ష ఆదేశాంచారు. పాఠశాల విద్యపై ఓదెల మండల హెడ్ మాస్టర్లతో కలెక్టరేట్‌లో సమీక్షించారు. ఎఫ్ఎల్ఎన్ కార్యక్రమం అమలు, విద్యార్థుల మానిటరింగ్, బోధన విధానాలు, ప్రస్తుత విద్యా సంవత్సరం రూపొందించుకున్న లక్ష్యాల వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఉపాధ్యాయులు సకాలంలో పాఠశాలలకు చేరుకునేలా, సమయపాలన పాటించేలా చర్యలు తీసుకోవాలని హెడ్ మాస్టర్లకు సూచించారు. ప్రతి విద్యార్థి తెలుగు, ఆంగ్లంలో చదువడం, రాయడం, బేసిక్ మ్యాథ్స్ వంటి విద్య ప్రమాణాలు నేర్చుకునేలా శ్రద్ధ చూపాలని సూచించారు. సమావేశంలో ఇన్‌చార్జి డీఈవో జనార్దన్ రావు, ఏఎంవో డాక్టర్ పీఎం షేక్, ఓదెల మండలంలోని హెడ్ మాస్టర్లు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

విద్యార్థులను అభినందించిన కలెక్టర్

ఈనెల 15న కరీంనగర్‌లోని ఇండోర్ స్టేడియంలో నిర్వహించిన జాతీయ స్థాయి కరాటే పోటీల్ల పెద్దపల్లికి చెందిన స్మార్ట్ కిడ్స్ పిల్లలు ప్రతిభ కనబరిచారు. మణిమాత్, ఆర్యన్, అద్విక, సిల్వర్ మెడల్‌ను హర్షవర్ధన్, యశ్వంత్, ప్రణవ్ చంద్ర, శ్రీహాన్, అభిరామ్ పతకాలు సాధించారు. ఈమేరకు బుధవారం కలెక్టరేట్‌లో కలెక్టర్ కోయ శ్రీహర్ష వారిని అభినందించారు. ఇక్కడ కరాటే మాస్టర్ లక్ష్మీ నర్సయ్య ఉన్నారు.

విధులు సమర్థవంతంగా నిర్వహించాలి

జూలపల్లి, సెప్టెంబర్ 18 : ప్రభుత్వ అధికారులు, ఉద్యోగులు విధులు సమర్థవంతంగా నిర్వహించాలని కలెక్టర్ కోయ శ్రీహర్ష సూచించారు. కాచాపూర్, జూలపల్లిలో కలెక్టర్ బుధవారం పర్యటించారు. కాచాపూర్‌లో ప్రాథమికోన్నత, ఎంపీడీవో కార్యాలయంలో ప్రజా పాలన కేంద్రం, తహసీల్దార్ కార్యాలయం, ప్రభుత్వ దవాఖానను సందర్శించారు. ఆయా కార్యాలయాల్లో అందుతున్న సేవలపై ఆరా తీశారు. ఇక్కడ మండల ప్రత్యేకాధికారి శంకర్, తహసీల్దార్ జే స్వర్ణ, ఎంపీడీవో పద్మజ, ఎంఈవో కవిత, ఏవో ప్రత్యూష, ఎంవో సంపత్‌రెడ్డి, ఎంపీవో అనిల్‌రెడ్డి, ఏపీవో సదానందం, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ తోట లక్ష్మి, గ్రామ ప్రత్యేకాధికారులు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

ప్రభుత్వ దవాఖానలో మెరుగైన సేవలు

పెద్దపల్లి టౌన్, సెప్టెంబర్18: ప్రభుత్వ దవాఖానలల్లోనే ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు కావాల్సిన సౌకర్యాలు కల్పిస్తున్నట్లు కలెక్టర్ కోయ శ్రీహర్ష అన్నారు. దవాఖానలోని పలు వార్డులు, పరిసరాలను పరిశీలించారు. రూ. 4 లక్షలతో కొనుగోలు చేసి ఆర్థోపెడిక్ విభాగంలో బిగించిన పరికరాలను పరిశీలించారు. దవాఖాన ఆవరణలో కంటి శస్త్ర చికిత్స విభాగం నిర్మాణ పనుల్లో వేగం పెంచాలని డీసీహెచ్ఎస్ డాక్టర్ శ్రీధర్‌ను ఆదేశించారు. పనులు పూర్తికాగానే కంటి శస్త్ర చికిత్స వైద్య సేవలను అందుబాటులోకి తీసుకురానున్నట్లు తెలిపారు. ఇక్కడ ఆర్ ఎంఓ రవీందర్, ఆర్థోపెడిక్ డాక్టర్ కుమార్, డాక్టర్ శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.

వాకర్స్‌ను వణికిస్తున్న వానరాలు

- జేఎల్ఎన్ స్టేడియంలో కోతుల స్వైర విహారం

జేఎల్ఎన్ స్టేడియంలో కోతుల గుంపు

కోల్‌సిటీ, సెప్టెంబర్ 18: గోదావరిఖని జేఎల్ఎన్ స్టేడియంలో కోతుల స్వైర విహారంతో వాకర్స్ ఆందోళన చెందుతున్నారు. అడవిలో నుంచి జనారణ్యంలోకి వచ్చిన కోతులు స్థానిక స్టేడియాన్ని ఆవాసంగా చేసుకున్నాయి. నిత్యం ఉదయం, సాయంత్రం వేళలో వ్యాయామం చేసేందుకు వచ్చే మహిళలు, వాకర్స్‌పై విరుచుకు పడుతున్నాయి. ఒక్కోసారి గుంపులుగా మీదకు రావడంతో భయం తో బయటకు పరుగులు తీస్తున్నారు. ఇటీవల కోతుల బెడదతో వాకర్స్ స్టేడియంకు రావడం మానుకోవాల్సి వస్తుంది. కోతులను నివారిస్తామన్న రామగుండం మున్సిపల్ అధికారులు ఆ దిశగా వైఫల్యం కాగా, ఇటు సింగరేణి అధికారులు కూడా తమకేమీ పట్టనట్టు వ్యవహరిస్తున్నారు. రెండు రోజులుగా కోతుల చేష్టలు తీవ్రం కావడంతో వాకర్స్ స్టేడియంకు రాలేకపోతున్నారు.

కార్మికుల లాభాల వాటా ప్రకటించాలి

మాట్లాడుతున్న టీబీజీకేఎస్ నాయకులు

గోదావరిఖని, సెప్టెంబర్ 18: సింగరేణి యాజమాన్యం కార్మికుల లాభాల వాటాను ప్రకటించాలని టీబీజీకేఎస్ నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు బుధవారం టీబీజీకేఎస్ కార్యాలయంలో ఆర్జీ-1 ఉపాధ్యక్షుడు వడ్డెపల్లి శంకర్ అధ్యక్షతన నిర్వహించిన ఆర్జీ-1 ముఖ్య కార్యకర్తల సమావేశంలో మాట్లాడారు. లాభాల వాటా ప్రకటించాలని డిమాండ్ చేస్తూ ఆర్జీ-1 కార్యాలయం ఎదుట గురువారం ధర్నా చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ ధర్నాను విజయవంతం చేయాలని కోరారు. ఇక్కడ టీబీజీకేఎస్ సీనియర్ వైఎస్ ప్రెసిడెంట్ నూనె కొమురయ్య, అధికార ప్రతినిధి పర్లపెల్లి రవి, కార్యదర్శి చెల్పూరి సతీశ్, చీఫ్ ఆర్గనైజింగ్ సెక్రటరీ పోలాడి శ్రీనివాసరావు, ఎం రాజేశం, ఈ ప్రవీణ్, ఇందూరి సత్యనారాయణ, ఉప్పులేటి తిరుపతి, మీస రాజు, భాస్కర్,దిడ్డి లక్ష్మణ్, కళాధర్‌రెడ్డి, మహేశ్, అడ్డగట్టు గోపి, వెంకట్‌రెడ్డి, మహేందర్ రెడ్డి, కొండ్రా అంజన్న, వెంకటస్వామి, శంకర్, రహమాన్, శ్రావణ్, అభిషేక్, తరుణ్, సురేందర్ ఉన్నారు.

రైతులను ఆగం చేస్తున్న కాంగ్రెస్

మాట్లాడుతున్న బీఆర్ఎస్ నాయకుడు కౌశిక హరి

పాలకుర్తి, సెప్టెంబర్18: తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ రైతును చేస్తూ పరిపాలిస్తే, కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన 9 నెలల్లో రైతులను బికారీలను చేసిందని బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు, కేశోరాం కాంట్రాక్టు కార్మికసంఘం అధ్యక్షుడు కౌశికహరి పేర్కొన్నారు. పాలకుర్తి మండలంలోని పలు ముఖ్య నాయకులతో బసంత్‌నగర్ కోదండరామాలయంలో బుధవారం సమావేశమయ్యారు. రైతుల రుణమాఫీ ఏకకాలంలో చేయాలని, వానాకాల పెట్టుబడిన కింద రైతుబంధ వెంటనే జమ చేయాలని డిమాండ్ చేశారు. ఈనెల 21న నిర్వహించ తలపెట్టిన ధర్నాకు పెద్ద సంఖ్యలో రైతులు పాల్గొనాలని కోరారు. కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ ఎర్రంస్వామి, అధికార ప్రతినిధి తోడేటి శంకర్‌గౌడ్, మాజీ సర్పంచ్‌లు, ఎంపీటీసీలు అతిక్, కిరణ్, రావుల శారదాసాగర్, యూనియన్ ప్రధాన కార్యదర్శి మాదాసు శ్రీనివాస్, నాయకులు జక్కులనర్సయ్య, సర్వర్‌పాష, బండి శ్రీనివాస్‌గౌడ్, ముత్యంసంతోష్ గౌడ్, తీగల కొమురెల్లి, ఖాదర్‌పాష, బెక్కం శంకరయ్య, రామస్వామి, సందవేణి రాజయ్య, చంద్రయ్య, ఆకుల కొముర‌య్య, హాజీ మల్లయ్య పాల్గొన్నారు.

రక్షణ చట్టాలపై అవగాహన పెంచుకోవాలి

పెద్దపల్లి రూరల్, సెప్టెంబర్ 18: సమాజంలో రోజురోజుకూ పెరుగుతున్న నేరాలను దృష్టిలో ఉంచుకుని విద్యార్థినులు చట్టాలపై అవగాహన పెంచుకోవాలని ప్రభుత్వ డిగ్రీకళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ లక్ష్మీనర్సయ్య సూచించారు. పెద్దకల్వలలోని డిగ్రీ కళాశాలలో బుధవారం షీటీమ్ సభ్యులతో కలిసి విద్యార్థినులకు చట్టాలపై అవగాహన కల్పించారు. అనంతరం ప్రచార పోస్టర్‌ను విడుదల చేశారు. 100 సేవలు,1930 సేవలను ఎలా వాడుకోవాలో అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఎంపవర్‌మెంట్ సెల్ కో ఆర్డినేటర్ ఎం అర్చన, ఎన్‌సీపీ కో ఆర్డినేటర్ డాక్టర్ కే శ్రీలత, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎ సతీశ్ కుమార్, అధ్యాపకులు పాల్గొన్నారు.

డీటీఎఫ్ కార్యవర్గం

కమాన్‌పూర్, సెప్టెంబర్ 18: డీటీఎఫ్ మండల కార్యవర్గాన్ని ప్రకటించారు. మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో బుధవారం డీటీఎఫ్ మండల కౌన్సిల్ సమావేశం నిర్వహించారు. అధ్యక్షుడిగా కే.సదయ్య, ప్రధాన కార్యదర్శిగా కే రాజు, ఉపాధ్యక్షులుగా పుష్పలత, ఎం.శ్రీనివాస్‌రెడ్డి, కార్యదర్శులుగా స్వరూప రాణి, కే శ్రీనివాస్, రాజు, జిల్లా కౌన్సిలర్లుగా షేక్ శంషోద్దీన్, మల్లేశ్వర్ రావు, రమేశ్, ఆడిట్ కమిటీ కన్వీనర్‌గా గంగారాం, సభ్యులుగా టీ.శంకర్, రవికుమార్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. రాష్ట్ర కార్యదర్శి బీ.శ్యామ్, జిల్లా అధ్యక్షుడు కిషన్ రావు, జిల్లా కమిటీ సభ్యుడు మల్లేశ్వర్ రావు హాజరయ్యారు. ఎన్నికల అధికారిగా రాజమౌళి, పరిశీలకులుగా కిరణ్ వ్యవహరించారు. డీటీఎఫ్ కార్యకర్తలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పరిహారం రూ. 10 లక్షలు ఇవ్వాలి

పెద్దపల్లి, సెప్టెంబర్18: విధి నిర్వహణలో మరణించి కార్మికుని కుటుంబానికి ప్రభుత్వం పరిహారం రూ.10 లక్షలు ఇవ్వాలని సీఐటీయూ పంచాయతీ యూనియన్ జిల్లా అధ్యక్షుడు సీపెల్లి రవీందర్ చేశారు. కలెక్టరేట్‌లో డీపీవో వీరబుచ్చయ్యకు బుధవారం వినతి పత్రం అందజేశారు. ఈనెల 14న రామగిరి మండలం వెంకట్రావుపల్లి పంచాయతీ కార్మికుడు నల్లూరి కళ్యాణ్ విధులు నిర్వహిస్తున్న సమయంలో తేలు కుట్టి మరణించారని తెలిపారు. ఆ కార్మికుని కుటుంబాన్ని ఆదుకోవాలని కోరారు. పరిహారం రూ. 10లక్షలు, కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని విన్నవించారు. లేని పక్షంలో ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఇక్కడ నాయకులు కల్లెపల్లి అశోక్, మొదుంపల్లి శ్రావణ్, నవీన్, తదితరులున్నారు.

రక్తదానం

ధర్మారం,సెప్టెంబర్ 30 : బొట్లవనపర్తికి చెందిన పల్లె రాజేశం గౌడ్ కరీంనగర్ చల్మెడ ఆనందరావు దవాఖానలో డయాలసిస్ చేయించుకుంటున్నాడు. అతనికి అత్యవసరంగా ఓపాజిటివ్ బ్లడ్ అవసరం ఏర్పడింది. రాజయ్య కుమారుడు అంజయ్య గౌడ్ దొంగతుర్తికి చెందిన బండి శ్రీకాంత్‌ను సంప్రదించాడు. వెంటనే స్పందించి కరీంనగర్‌కు వెళ్లి రక్తదానం చేశాడు. శ్రీకాంత్ ఇప్పటి వరకు 30 సార్లు రక్తదానం చేశాడు.

స్నేహితుడి కుటుంబానికి చేయూత

సాయం అందజేస్తున్న యువకులు

పెద్దపల్లి కమాన్, సెప్టెంబర్ 18 : పెద్దపల్లి జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల 2002-2003 బ్యాచ్ పదో తరగతి విద్యార్థులు స్నేహితుడి కుటుంబానికి చేయూతనందించారు. రంగంపల్లికి చెందిన జంపయ్య ఇటీవల చనిపోయాడు. అతనితో కలిసి చదువుకున్న మిత్రులు రూ. 10,600 జమ చేసి బాధిత కుటుంబానికి బుధవారం అందజేశారు. కుటుంబసభ్యులను ఓదార్చి ఏదైనా కష్టం వస్తే అండగా నిలుస్తామని భరోసా ఇచ్చారు.

అంగన్‌వాడీ కేంద్రంలో అన్నప్రాసన

కాల్వశ్రీరాంపూర్, సెప్టెంబర్18: కిష్టంపేట అంగన్‌వాడీ కేంద్రంలో చిన్నారులకు బుధవారం అన్నప్రాసన చేశారు. అనంతరం గర్భిణులు, బాలింతలకు పౌష్టికాహారం పంపిణీ చేశారు. ఇక్కడ అంగన్‌వాడీ టీచర్ గీస దేవేంద్ర, ఆయా, తల్లులు, గర్భిణులు, బాలింతలు ఉన్నారు.

ఐడెంటిటీ కార్డులు అందజేత

జూలపల్లి, సెప్టెంబర్ 18 : వడ్కాపూర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులకు హెచ్ఎం దూస రమేశ్ తన సొంత ఖర్చులతో గుర్తింపు కార్డులు తయారు చేయించి బుధవారం అందించారు. ఇక్కడ హెచ్ఎంగా పని చేసి ఏడాది గడిచిన సందర్భంగా రూ. 6 వేల విలువైన గుర్తింపు కార్డులను 125 మంది విద్యార్థులకు అందజేశారు.

బాధ్యతల స్వీకరణ

ధర్మారం,సెప్టెంబర్18: ధర్మారం మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్‌గా ఈరవేణి రాజకుమార్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ సుదీర్ఘ కాలం పని చేసిన ప్రిన్సిపాల్ మన్నె దీన సంగారెడ్డి జిల్లాకు బదిలీ అయ్యారు. ఇతర బోధన సిబ్బంది మూకుమ్మడిగా బదిలీపై వెళ్లారు. గొల్లపల్లి మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్‌ను ధర్మారానికి బదిలీ చేశారు. ప్రిన్సిపాల్‌గా బాధ్యతలు స్వీకరించగా బోధన సిబ్బంది ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.

రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక

విద్యార్థినులను అభినందిస్తున్న ప్రిన్సిపాల్

ధర్మారం మోడల్ స్కూల్ విద్యార్థినులు టీ.మనోజ్ఞ, ఓ.సౌజ్ఞశ్రీ రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. వీరు ఈనెల 19 నుంచి 20 వరకు హైదరాబాద్‌లోని ఉస్మానియా యూనివర్సిటీలో జరిగే రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్ పోటీల్లో పాల్గొంటారు. విద్యార్థులను ప్రిన్సిపాల్ రాజ్ కుమార్, పీఈటీలు బైకని కొమురయ్య, ఎం సంజీవరావు, ఉపాధ్యాయులు అభినందించారు.

కనీస సౌకర్యాలు కల్పించాలి

జ్యోతినగర్, సెప్టెంబర్ 18: ఎన్టీపీసీ తెలంగాణ ప్లాంటులో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులకు ఆయా విభాగాల్లో కనీస సౌకర్యాలు కల్పించాలని సీఐటీయూ అనుబంధ రామగుండం ఇండస్ట్రియల్ వర్కర్స్ యూనియన్ ప్రధానకార్యదర్శి నాంసాని శంకర్ డిమాండ్ చేశారు. ఈ మేరకు బుధవారం కార్మికుల వసతులపై ఎన్టీపీసీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. ప్లాంటులోని వివిధ విభాగాల్లో దాదాపు 1600 మంది కాంట్రాక్ట్ కార్మికులు విద్యుదుత్పత్తిలో భాగస్వాములవుతున్నారని పేర్కొన్నారు. వారికి విశ్రాంతి గదులు, వాష్ రూమ్‌లు, క్యాంటీన్, సౌకర్యం కల్పించాలన్నారు. ప్రతి లోకేషన్‌లో కాంట్రాక్టర్ల పనులు ముగిసి కొత్త కాంట్రాక్టర్లు వచ్చినా పాత కార్మికులను యథావిధిగా కొనసాగించాలని పేర్కొన్నారు. ఇక్కడ నాయకులు దండ రాఘవరెడ్డి, ఎండీ యాకూబ్, కాదాసి మల్లేశ్ ఉన్నారు.

కల్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ

చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే

పాలకుర్తి, సెప్టెంబర్ 19: ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ మండలంలోని పలువురికి కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను మండల కేంద్రంలో బుధవారం పంపిణీ చేశారు. కార్యక్రమంలో తహసీల్దార్ జ్యోతి, ఎంపీడీవో శశికళ, మాజీ ఎంపీపీ గంగాధరి రమేశ్, మాజీ సర్పంచ్‌లు సూర సమ్మయ్య, ముక్కెరశ్రీనివాస్, మక్కాన్‌సింగ్ సేవాసమితి అధ్యక్షురాలు మనాలి ఠాకూర్, మండలంలోని కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

నిరసన తెలుపుతున్న స్వచ్ఛంద సంఘాల ఐక్య వేదిక నాయకులు

మెడికల్ కళాశాల ఎదుట నిరసన

ఫర్టిలైజర్‌సిటీ, సెప్టెంబర్ 18: గోదావరిఖనిలోని సింగరేణి మెడికల్ కళాశాలలో కాంట్రాక్ట్ పద్ధతిలో పనిచేస్తున్న మహిళలపై జరుగుతున్న లైంగిక వేధింపులపై స్వచ్ఛంద సంఘాల ఐక్యవేదిక నాయకులు బుధవారం నల్లబ్యాడ్జీలతో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సామాజిక కార్యకర్త మద్దెల దినేశ్, కార్పొరేటర్ ఐత శ్రీనివాస్, ఐక్య స్వచ్ఛంద సంఘాల ఉపాధ్యక్షురాలు గోలివాడ చంద్రకళ మాట్లాడారు. కాంట్రాక్ట్ పద్ధతిలో పనిచేస్తున్న సూపర్‌వైజర్లు తమకు మంత్రి, స్థానిక ఎమ్మెల్యే అండదండలు ఉన్నాయని పారిశుధ్య, సెక్యూరిటీ విభాగాల్లో పని చేస్తున్న మహిళలపై లైంగిక వేధింపులకు పాల్పడుతున్నారని ఆరోపించారు. వారిపై చర్యలు తీసుకోవాలన్నారు. ఇటీవల కళాశాలలో పనిచేసే సిబ్బంది అసభ్య వీడియోలు సోషల్ మీడియాలో ప్రసారమైనా సంబంధిత కాంట్రాక్టర్, కళాశాల ప్రిన్సిపాల్ ఎలాంటి చర్యలు తీసుకోలేదని మండిపడ్డారు. ఇప్పటికైనా కళాశాల ప్రిన్సిపాల్ వేధింపులపై మౌనం వీడాలన్నారు. స్థానిక ఎమ్మెల్యే దృష్టి సారించి మెడికల్ కళాశాల ఆవరణలో పోలీసు చెక్‌పోస్ట్ ఏర్పాటు చేయాలని కోరారు.

దళిత బంధు నిధులు విడుదల చేయాలి

రామగిరి, సెప్టెంబర్ 18: ఉప ముఖ్యమంత్రి విక్రమార్క సొంత నియోజక వర్గం మధిరలాగే మంథనిలో కూడా రెండో విడుత దళితబంధు నిధులు విడుదల చేయాలని దళితబంధు సాధన సమితి నియోజక వర్గ అధ్యక్షుడు ఊట్ల శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు స్వామి, కోశాధికారి గద్దల శంకర్ కోరారు. అసెంబ్లీ ఎన్నికల ముందు కాంగ్రెస్ దళితబంధు పథకంను కొనసాగిస్తామని మేనిఫెస్టోలో చేర్చడంతో పాటు అదనంగా సాయం మొత్తం పెంచుతామని చెప్పారని గుర్తు చేశారు. దళిత బంధు పథకానికి ఎంపికైన నియోజక వర్గంలోని 1100 మందికి నిధులు విడుదల చేసేందుకు మంత్రి శ్రీధర్‌బాబు కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో డివిజన్ ఉపాధ్యక్షుడు ఆర్ల స్వామి, కోశాధికారి గద్దల శంకర్ ఉన్నారు.

డ్రోన్‌తో పిచికారీ విధానం పరిశీలన

రామగిరి, సెప్టెంబర్ 18: మండలంలోని ముస్త్యాలలో విజయేందర్ రెడ్డి అనే రైతు 20 ఎకరాల్లో డ్రోన్ సాయంతో హెక్సకోనాజోల్ అనే శిలీంధ్ర నాశకాన్ని వరిపంటకు పిచికారి చేయడాన్ని ఏవో శ్రీకాంత్ బుధవారం పరిశీలించారు. డ్రోన్ ద్వారా రెండు లేదా ఎక్కువ మందులు ఒకేసారి పిచికారీ చేసేటప్పుడు అన్ని మందులు ఒకేసారి డ్రోన్ ట్యాంకులో వేయకుండా బయటకుండా లేదా ట్యాంకులో నీటితో కలపడం ద్వారా అవక్షేపం ఏర్పడకుండా ఉంటుందని సూచించారు. ఏఈవో మౌనిక, రైతులు పాల్గొన్నారు.

డీజే నిర్వాహకులపై కేసు

మంథని, సెప్టెంబర్ 16: అనుమతులు లేకుండా డీజే పెట్టిన ముగ్గురిపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ రమేశ్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. గణేశ్ నిమజ్జన వేడుకల్లో ఎలాంటి అనుమతులు లేకుండా డీజే పెట్టిన కాకర్లపల్లికి చెందిన అరవింద్, మంథనికి చెందిన ఖయిర్‌లతో పాటు మరో వ్యక్తిపై కేసు నమోదు చేశామని తెలిపారు.

పంటలకు సాగు నీరు అందించాలి

మంథని రూరల్, సెప్టెంబర్ 18: పంటలను సాగు అందక ఎండుతున్నా అధికారులు పట్టించుకోవడంలేదని బీజేపీ మాజీ మండల అధ్యక్షుడు చిదురాల మధూకర్ రెడ్డి అన్నారు. మండలంలోని కన్నాల, నాగారం, గుంజపడుగు, మల్లెపల్లి తదితర గ్రామాలకు ఎల్-6కెనాల్ ద్వారా పంటలను సాగు నీరు అందించడంలేదన్నారు. అధికారులకు ఎంత విన్నవించుకున్నా పట్టించుకోవడం లేదన్నారు. ఇప్పటికే ప్రతి రైతు ఎకరాకు రూ. 15 వేలకు పైగా పంటలకు పెట్టుబడి పెట్టారని, ఎల్-6కెనాల్ ద్వారా దాదాపుగా 1500ఎకరాలకు నీరు అందించాల్సి ఉన్న ఇప్పటికి నీరు అందక పోవడంతో పంటలు బీడుగా మారాయన్నారు. అధికారులు, ప్రభుత్వం స్పందించి రైతులకు సాగు అందించాలన్నారు.

మహిళా జవాన్ కుటుంబానికి సాయం

జ్యోతినగర్, సెప్టెంబర్ 18: ఇటీవల మృతి చెందిన మహిళా జవాన్ బల్ల గంగాభవాని కుటుంబానికి పారా మిల్ట్రీ సైనికులు రూ. 15వేలు సాయం చేశారు. ఎన్టీపీసీ సుభాష్ నగర్‌లోని ఆమె నివాసంలో బుధవారం నిర్వహించిన దిన కర్మకు సైనికులు హాజరై సాయం అందజేశారు. ఇక్కడ కరీంనగర్ పారా మిల్ట్రీ అసోసియేషన్ అధ్యక్షుడు ఎం సత్యనారాయణరెడ్డి, ఎండీ హజీఫ్‌ఖాన్, రాజేశ్, మనోహర్‌రావు, సీహెచ్ కిరణ్, జీఎన్ మూర్తి, తదితరులు ఉన్నారు.

ఇద్దరిపై కేసు

మంథని, సెప్టెంబర్ 18: వసూళ్లకు పాల్పడుతున్న ఇద్దరిపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ రమేశ్ బుధవారం తెలిపారు. వివరాలిలా ఉన్నాయి. మంథనికి చెందిన బిరుదు శ్రీనివాస్‌కు సూరయ్యపల్లి గ్రామపంచాయతీ పరిధిలో సర్వే నెంబర్ 329లో ఇంటి స్థలం ఉంది. ఈ స్థలంలో బీఎస్ బాంకెట్ హాల్ నిర్మాణాన్ని ప్రారంభించారు. మంథనికి చెందిన ఇనుముల సత్యనారాయణ అనే వ్యక్తి తన గన్‌మెన్‌తో కలిసి వచ్చి రూ. తనకు రూ.10 లక్షలు ఇవ్వాలని, లేకుంటే పనులను అడ్డుకుంటాడని బెదిరించాడన్నారు. అనంతరం రావికంటి సతీశ్ అనే వ్యక్తి సత్యనారాయణ కోర్టులో పిల్ వేసి నిర్మాణాన్ని కూల్చివేయిస్తాడని, తనతో పెట్టుకోవద్దని సూచించడంతో పాటు హైదరాబాద్‌లో ఓ హోటల్‌లో మీటింగ్ ఏర్పాటు చేశారన్నారు. దీంతో భయపడ్డ శ్రీనివాస్ తన స్నేహితుడి ద్వారా రావికంటి సతీశ్ బ్యాంకు అకౌంట్‌లోకి రూ. 5లక్షలు పంపించారన్నారు. మరో రూ. 5లక్షల కోసం పదే పదే బెదిరింపులకు గురి చేస్తున్నాడని పేర్కొన్నారు. గత నెల 20న సత్యనారాయణ తన గన్‌మెన్‌తో పాటు రావికంటి సతీష్‌తో కలిసి బంక్వెట్ హాల్‌లోకి వచ్చి డబ్బులు ఇవ్వక పోతే కూల్చి వేస్తానని బెదిరించాడన్నారు. సత్యనారాయణకు భయపడి ఇన్ని రోజులు ఫిర్యాదు చేయలేదని శ్రీనివాస్ తన ఫిర్యాదులో పేర్కొన్నాడు. శ్రీనివాస్ ఫిర్యాదు మేరకు సత్యనారాయణ, రావికంటి సతీష్‌పై కేసు నమోదు చేశామన్నారు.

క్రీడలతో స్నేహభావం

యైటింక్లయిన్‌కాలనీ, సెప్టెంబర్ 18 : క్రీడలతో స్నేహభావం పెంపొందుతుందని ఆర్జీ-2 ఇన్‌చార్జి ఎస్వోటు జీఎం సంతోష్ కుమార్ అన్నారు. 32వ వర్క్ పీపుల్స్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ ఆధ్వర్యంలో ఆర్జీ-2 ఏరియాలోని అబ్దుల్ కలాం క్రీడా మైదానంలో డిపార్టుమెంటల్ వాలీబాల్ క్రీడా పోటీలను బుధవారం ప్రారంభించారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ డివిజన్ కార్యదర్శి జీగురు రవీందర్, అధికార ప్రతినిధి అనిల్ కుమార్, క్రీడా సూపర్‌వైజర్ నరేందర్ రెడ్డి, కోఆర్డినేటర్ సీహెచ్. పోశం పాల్గొన్నారు.

విరాళం అందజేత

ధర్మారం,సెప్టెంబర్18: ధర్మారం పాత బస్టాండ్ బోయవాడలో ఏర్పాటు చేసిన గణపతి మండపం ఉత్సవ కమిటీ సభ్యులకు ఎలిగేటి మల్లేశం రూ.10 వేలు విరాళం అందజేశారు. గణపతి ఉత్సవ కమిటీ సభ్యులకు లాల్చి పైజామా ప్రత్యేక దుస్తుల కొనుగోలుకు విరాళం అందజేశారు. సాయం అందించిన మల్లేశంకు ఉత్సవ కమిటీ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు